ప్రతిభ గ్రూప్స్ ప్రత్యేకం

★ జీఎస్టీ పన్ను రేట్ల నుంచి మినహాయింపు పొందిన (సున్నా శాతం) వస్తువులు:
పాలు, సాధారణ ఉప్పు, గుడ్లు, మైదా, ఆహారధాన్యాలు, తాజా పండ్లు, కూరగాయలు

★ 5% పన్ను రేటు పరిధిలో ఉన్న వస్తువులు: పంచదార, సోయాబీన్స్, నేల బొగ్గు

★ 12% పన్ను రేటు పరిధిలో ఉన్న వస్తువులు:
పండ్ల రసాలు, సెల్‌ఫోన్లు, టూత్ పౌడర్, నెయ్యి, వెన్న

★ 18% పన్ను రేటు పరిధిలో ఉన్న వస్తువులు:
తలనూనె, సబ్బులు, టూత్‌పేస్ట్, ఐస్‌క్రీమ్, కెమేరా, మినరల్ వాటర్

★ 28% పన్ను రేటు పరిధిలో ఉన్న వస్తువులు:
మోటార్ సైకిల్స్, కార్లు, సిమెంట్, వాటర్ హీటర్, వాషింగ్ మెషీన్, షాంపూ, పాన్ మసాలా, దుర్గంధ నాశని (డియోడరెంట్)

# రాష్ట్రాలు విధించే జీఎస్టీని ఏమంటారు?

## వస్తు సేవల పన్ను

**1.** వస్తు సేవల పన్నుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం?
1) 100 2) 101 3) 99 4) 98

**2.** వస్తు సేవల పన్ను బిల్లును రాష్ట్రపతి ఎప్పుడు ఆమోదించారు?
1) 2016 సెప్టెంబరు 8 2) 2016 అక్టోబరు 8
3) 2016 నవంబరు 8 4) 2016 డిసెంబరు 8

**3.** వస్తు సేవల పన్ను బిల్లును మొట్టమొదట ఆమోదించిన రాష్ట్రం? (ఆగస్టు 12, 2016)
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) గుజరాత్ 4) అసోం

**4.** వస్తు సేవల పన్ను చట్టం ద్వారా రాజ్యాంగంలో కొత్తగా చేర్చిన అధికరణలు ఏవి?
ఎ) 246 (ఎ) బి) 269 (ఎ)
సి) 279 (ఎ) డి) 268 (A)
1) ఎ, బి మాత్రమే 2) ఎ, డి మాత్రమే
3) సి, డి మాత్రమే 4) ఎ, బి, సి మాత్రమే

**5.** వస్తు సేవల పన్ను చట్టం ద్వారా రాజ్యాంగం నుంచి తొలగించిన అధికరణ?
1) 246 (ఎ) 2) 269 (ఎ)
3) 279 (ఎ) 4) 268 (ఎ)

**6.** జీఎస్టీ ద్వారా ఏయే షెడ్యూళ్లను సవరించారు?
1) అయిదో షెడ్యూల్ 2) ఆరో షెడ్యూల్
3) 5, 6 షెడ్యూళ్లు 4) 6, 7 షెడ్యూళ్లు

**7.** అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరం రాష్ట్రాల్లోని గిరిజనుల పరిపాలనకు సంబంధించిన షెడ్యూల్?
1) 6 వ షెడ్యూల్ 2) 7 వ షెడ్యూల్
3) 8 వ షెడ్యూల్ 4) 9 వ షెడ్యూల్

**8.** కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజనకు సంబంధించిన షెడ్యూల్?
1) 6 వ షెడ్యూల్ 2) 7 వ షెడ్యూల్
3) 8 వ షెడ్యూల్ 4) 9 వ షెడ్యూల్

**9.** జీఎస్టీకి సంబంధించి చట్టాలు చేయడానికి కేంద్రం-రాష్ట్రాలు రెండింటికీ అధికారం కల్పిస్తున్న అధికరణ?
1) 246 ఎ (1) 2) 246 ఎ(2)
3) 269 ఎ (1) 4) 279 ఎ

**10.** అంతర్ రాష్ట్ర వాణిజ్య, వ్యాపారాలపై చట్టాలు చేసే అధికారాన్ని పార్లమెంటుకు ప్రత్యేకంగా కల్పిస్తున్న అధికరణం?
1) 246 ఎ (2) 2) 269 ఎ
3) 246 ఎ (2), 269 ఎ 4) 269 ఎ, 279 ఎ

**11.** కేంద్ర - రాష్ట్రాలకు ఉమ్మడి వేదికగా నిలిచే జీఎస్టీ మండలి (గూడ్స్ అండ్ సర్వీసెస్ కౌన్సిల్) ఏర్పాటుకు సంబంధించిన అధికరణ?
1) 279 ఎ (1) 2) 246 ఎ(1)
3) 269 ఎ (1) 4) 268 ఎ

**12.** జీఎస్టీ మండలి ఎవరి అధ్యక్షతన పనిచేస్తుంది?
1) ప్రధానమంత్రి 2) కేంద్ర ఆర్థికమంత్రి
3) రాష్ట్రపతి 4) నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు

**13.** జీఎస్టీ మండలి సభ్యులెవరు?
ఎ) కేంద్ర ఆర్థికమంత్రి
బి) కేంద్ర ఆర్థికశాఖలో రెవెన్యూ వ్యవహారాలను పర్యవేక్షించే సహాయమంత్రి
సి) ప్రతి రాష్ట్ర ఆర్థిక మంత్రి లేదా పన్నుల శాఖా మంత్రి లేదా మంత్రిమండలిలోని ఏ మంత్రి అయినా
డి) ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రి
1) ఎ, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, సి మాత్రమే

**14.** జీఎస్టీ మండలికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఎప్పుడు లభించింది?
1) 2016 సెప్టెంబరు 8 2) 2016 సెప్టెంబరు 9
3) 2017 ఫిబ్రవరి 1 4) 2016 సెప్టెంబరు 12

**15.** జీఎస్టీ మండలి తొలి సమావేశాలు 2016 సెప్టెంబరు 22, 23 తేదీల్లో ఎక్కడ జరిగాయి?
1) లఖ్‌నవూ 2) హైదరాబాద్
3) అమరావతి 4) దిల్లీ

**16.** జీఎస్టీ మండలి సచివాలయం ఎక్కడ ఉంటుంది?
1) దిల్లీ 2) హైదరాబాద్
3) అమరావతి 4) బెంగుళూరు

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

**17.** దేశవ్యాప్తంగా జీఎస్టీని సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ఆన్‌లైన్ నెట్‌వర్క్?
1) జీఎస్టీ నెట్ 2) జియో నెట్
3) జీఎస్టీ నెట్‌వర్క్ 4) జీనెట్‌వర్క్

**18.** కేంద్రం, రాష్ట్రాల మధ్య జీఎస్టీకి సంబంధించి సమతౌల్యాన్ని పాటించడం ఎవరి ప్రధాన బాధ్యత?
1) నీతి ఆయోగ్ 2) అంతర్ రాష్ట్ర మండలి
3) కేంద్ర క్యాబినెట్ 4) జీఎస్టీ మండలి

**19.** జీఎస్టీ మండలి కోరం ఎంత?
1) 1/2 వ వంతు 2) 1/3 వ వంతు
3) 1/4 వ వంతు 4) 1/6 వ వంతు

**20.** జీఎస్టీ వ్యవస్థలో వివాదాలను ఎవరు పరిష్కరిస్తారు?
1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి
3) నీతి ఆయోగ్
4) జీఎస్టీ మండలి ఏర్పాటుచేసిన యంత్రాంగం

**21.** జీఎస్టీ కింద విధించాల్సిన పన్ను రేట్లను ఎవరు నిర్ణయిస్తారు?
1) కేంద్ర ఆర్థికమంత్రి 2) ప్రధానమంత్రి
3) నీతి ఆయోగ్ 4) జీఎస్టీ మండలి

**22.** జీఎస్టీని అమలు చేయడం ద్వారా రాష్ట్రాలు ఆదాయాన్ని కోల్పోయినట్లయితే పార్లమెంట్ చట్టం ద్వారా ఆ నష్టాన్ని ఎన్ని సంవత్సరాలపాటు భర్తీ చేస్తారు?
1) 3 2) 4 3) 5 4) 6

**23.** జీఎస్టీ మండలిలో విస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రానికి ఎన్ని ఓట్లు ఉంటాయి?
1) 1 2) 2 3) 3 4) 4

**24.** జీఎస్టీ మండలి మొత్తం ఓట్లలో కేంద్రానికి ఉన్న ఓట్లు?
1) 1/3 వ వంతు 2) 1/2 వ వంతు
3) 1/4 వ వంతు 4) 1/5 వ వంతు

**25.** జీఎస్టీ మండలి మొత్తం ఓట్లలో రాష్ట్రాలకు ఉన్న ఓట్లు?
1) 2/3 వ వంతు 2) 1/3 వ వంతు
3) 1/4 వ వంతు 4) 1/6 వ వంతు

**26.** ఏ అధికరణ ప్రకారం జీఎస్టీ అమలుకు సంబంధించి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు జీఎస్టీ మండలి కీలక సిఫారసులు చేస్తుంది?
1) 279 ఎ(4) 2) 269 ఎ 3) 268 ఎ 4) 259 ఎ

**27.** జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలకు సంబంధించి సరికానిదేది?
1) జీఎస్టీ వల్ల పారదర్శకత పెరుగుతుంది
2) జీఎస్టీ వల్ల విధాన వ్యయం కూడా పెరుగుతుంది
3) పన్నుల వసూలు ప్రక్రియ సులభం అవుతుంది
4) మేక్-ఇన్ ఇండియాకు జీఎస్టీ ఉపయోగకరం

**28.** కిందివాటిలో జీఎస్టీ మండలి విధులేవి?
1) జీఎస్టీ పరిధిలోకి వచ్చే లేదా మినహాయింపు పొందే సరుకులు, సేవలపై సిఫారసులు
2) జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాల్సిన టర్నోవర్ పరిమితిపై సిఫారసులు
3) పన్నురేట్లు, జీఎస్టీ బాండ్లతో కూడిన మౌలికరేట్లపై సిఫారసులు
4) పైవన్నీ

**29.** రాష్ట్రంలో అంతర్గతంగా జరిగే వస్తువులు లేదా సేవల సరఫరాపై కేంద్రం విధించే జీఎస్టీని ఏమంటారు?
1) CGST 2) SGST 3) IGST 4) GST

**30.** రాష్ట్రాలు విధించే జీఎస్టీని ఏమంటారు?
1) CGST 2) IGST 3) SGST 4) ఏదీకాదు



రచయిత
- షేక్ పీర్ సాహెబ్
విషయ నిపుణులు

**31.** రాష్ట్రాల మధ్య జరిగే వస్తు, సేవల సరఫరాలపై జీఎస్టీ విధించే అధికారం ఎవరికి ఉంది?
1) కేంద్రం 2) ఆయా రాష్ట్రాలకు
3) కేంద్రం, రాష్ట్రాలకు 4) ఏదీకాదు

**32.** రాష్ట్రాల మధ్య జరిగే వస్తుసేవల సరఫరాలపై కేంద్రం విధించే జీఎస్టీ?
1) CGST 2) IGST 3) SGST 4) ఏదీకాదు

**33.** కిందివాటిలో సరికానిదేది?
1) CGST- Central GST
2) SGST- State GST
3) IGST- Integrated GST
4) SGST- Standard GST

**34.** జీఎస్టీ నిర్వచనాన్ని పేర్కొన్న అధికరణ?
1) 366 (12 ఎ) 2) 366 (26 ఎ)
3) 246 ఎ (2) 4) 279 ఎ (1)

**35.** జీఎస్టీ మండలి నిర్మాణాన్ని పేర్కొంటున్న అధికరణ?
1) 279 ఎ (2) 2) 269 ఎ (1)
3) 246 ఎ (1) 4) 268 ఎ

**36.** జీఎస్టీ మండలి కోరం గురించి పేర్కొంటున్న అధికరణ?
1) 279 ఎ (1) 2) 279 ఎ (2)
3) 279 ఎ (3) 4) 279 ఎ (6)

**37.** జీఎస్టీ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది/ రానుంది?
1) 2017 జూన్ 30 అర్ధరాత్రి 2) 2018 జూన్ 1
3) 2017 జులై 24 4) 2017 ఆగస్టు 1

**38.** జీఎస్టీ అమలు వల్ల ఆదాయాన్ని కోల్పోయే రాష్ట్రాలకు ఏ ఆర్థిక సంవత్సరాన్ని ప్రామాణికంగా గుర్తించి నష్టపరిహారం చెల్లిస్తారు?
1) 2015-16 2) 2014-15
3) 2016-17 4) 2013-14

**39.** సమీకృత వస్తు, సేవల పన్ను ద్వారా (IGST) వచ్చే ఆదాయాన్ని .....
1) కేంద్రం వసూలు చేసి, కేంద్రమే అనుభవిస్తుంది.
2) కేంద్రం వసూలు చేసి, పూర్తిగా రాష్ట్రాలకు కేటాయిస్తుంది.
3) కేంద్రం వసూలు చేస్తుంది, కేంద్రం-రాష్ట్రాలు పంచుకుంటాయి.
4) రాష్ట్రాలు వసూలు చేసుకుని, రాష్ట్రాలే అనుభవిస్తాయి.

**40.** జీఎస్టీ పన్నురేట్లు వరుసగా... (శాతాలలో)
1) 5, 12, 18, 28 2) 5, 10, 18, 28
3) 5, 8, 18, 28 4) 5, 10, 20, 28

**41.** 269 ఎ (1) అధికరణ ప్రకారం సమీకృత జీఎస్టీని కేంద్రం వసూలు చేసి, కేంద్ర - రాష్ట్రాలు పంచుకుంటాయి. అయితే దీనికి...
1) జీఎస్టీ మండలి సిఫారసు మేరకు పార్లమెంట్ చట్టం చేయాలి
2) అంతర్ రాష్ట్ర మండలి సిఫారసు మేరకు పార్లమెంటు చట్టం చేయాలి
3) నీతి ఆయోగ్ సిఫారసుల మేరకు పార్లమెంటు చట్టం చేయాలి
4) కేంద్ర మంత్రిమండలి సిఫారసు మేరకు పార్లమెంటు చట్టం చేయాలి

**42.** 269 ఎ(1) అధికరణ ప్రకారం వసూలు చేసిన వస్తుసేవల పన్నును ...
1) కేంద్ర సంఘటిత నిధికి జమ చేస్తారు.
2) ఆయా రాష్ట్రాల సంఘటిత నిధికి జమ చేస్తారు
3) కేంద్ర సంఘటిత నిధికి గానీ రాష్ట్ర సంఘటిత నిధికి గానీ జమ చేయరు.
4) ఏదీకాదు

**43.** జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయాన్ని ఎవరు లెక్కిస్తారు?
1) జీఎస్టీ మండలి 2) అంతర్ రాష్ట్ర మండలి
3) నీతి ఆయోగ్
4) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

**44.** కిందివాటిలో రాజ్యాంగబద్ధ సంస్థలేవి?
1) నీతి ఆయోగ్ 2) జీఎస్టీ మండలి
3) అంతర్ రాష్ట్ర మండలి 4) 2, 3

**45.** ఆదాయ పన్ను చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
1) 1961 2) 1971 3) 1981 4) 1991

**46.** దేశంలోనే మొదటగా SGST (State-GST) బిల్లును తెలంగాణ ఏ రోజున ఆమోదించింది?
1) ఏప్రిల్ 9, 2017 2) మే 16, 2017
3) జూన్ 2, 2017 4) ఏప్రిల్ 1, 2017

**47.** SGST బిల్లును ఆంధ్రప్రదేశ్ ఏ రోజున ఆమోదించింది?
1) మే 16, 2017 2) ఏప్రిల్ 9, 2017
3) జూన్ 2, 2017 4) ఏప్రిల్ 1, 2017

**48.** జీఎస్టీ నినాదం ఏమిటి?
1) ఒక దేశం, ఒక పన్ను, ఒక మార్కెట్
2) ఒక రాష్ట్రం, ఒక పన్ను, ఒక మార్కెట్
3) ఒక దేశం, ఒక సర్వీస్, ఒక మార్కెట్
4) ఒక దేశం, ఒక మాట, ఒక మార్కెట్

**49.** ఎన్నో వంతు ఓట్ల ఆధారంగా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుంటుంది?
1) 3/4 వ వంతు 2) 1/2వ వంతు
3) 1/3 వ వంతు 4) ఏదీకాదు

**50.** కేంద్రపాలిత ప్రాంత వస్తు సేవల పన్ను (UTGST) ఎన్ని కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలవుతుంది?
1) 5 2) 7 3) 6 4) 4

**51.** కేంద్రపాలిత ప్రాంత వస్తు సేవల పన్ను (UTGST) కిందివాటిలో దేనికి వర్తించదు?
1) దిల్లీ 2) పుదుచ్చేరి
3) చండీగఢ్ 4) 1, 2

**52.** ఏ రకం పన్నులు జీఎస్టీ కిందికి వస్తాయి?
1) ప్రత్యక్ష పన్నులు 2) పరోక్ష పన్నులు
3) 1, 2 4) ఏదీకాదు

## జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-2 | 10-3 | 19-1 | 28-4 | 37-1 | 46-1 |
| 2-1 | 11-1 | 20-4 | 29-1 | 38-1 | 47-1 |
| 3-4 | 12-2 | 21-4 | 30-3 | 39-3 | 48-1 |
| 4-4 | 13-4 | 22-3 | 31-1 | 40-1 | 49-1 |
| 5-4 | 14-4 | 23-1 | 32-2 | 41-1 | 50-1 |
| 6-4 | 15-4 | 24-1 | 33-4 | 42-3 | 51-4 |
| 7-1 | 16-1 | 25-1 | 34-1 | 43-4 | 52-2. |
| 8-2 | 17-3 | 26-1 | 35-1 | 44-4 | |
| 9-1 | 18-4 | 27-2 | 36-4 | 45-1 | |